# పైరుగాలి



యం. నరసింహారావు

చుక్కంటే చుక్కే. దాని చూపులే చురకత్తులు, మొగిలిరేకులు. దాని మాటలే మాటలు. ఒక్కోసారి వెన్న ముద్దలు. ఇంకోసారి వడిసెలరాళ్ళు. దాని మైచాయే చాయ. ఒకసారి వెన్నెల పండుగ. వేరోసారి తంగేటి పుప్పొడి.

దాని వంశం నిప్పు. దాని గుణం నిప్పు.

అలాటి చుక్క చెంద్రయ్యని వలచిందంటే వాడి కాళ్లకి సిరి చుట్టుకుందన్న మాట. వాడి వేళ్లకు పరుసవేది పట్టిందన్నమాట.

చెంద్రయ్య ఉత్తరాదినించి బతుకుని వెతుక్కుంటూ వచ్చిన బరిసెలాంటి పడుచువాడు.

సముద్రాన్ని వెదుక్కుంటూ వొచ్చిన నదిలాగా 'నెమలి'కి వచ్చినదాకా వాడి కెవరూ ఆసరా యివ్వలేదు.

ఆకుచుట్ట కాల్చుకుంటూ రచ్చబండ దగ్గర దుర్గానాయకుడు కూర్చుంటే నాగుమీసాల యీ చెంద్రయ్య అక్కడి కొచ్చి

'ఈ పూళ్లో కవతగాళ్లనుంచుకునే మితిరాను ఆసాపులున్నారా?' అనడిగితే,

పరకాయించి చూశాడు దుర్గానాయకుడు. ఈడొచ్చిన యీతాకెలాంటి కుర్రాడు. కండబలం గల కత్తిలాంటి కుర్రాడు. ముక్కూమొగం చక్కనైన కుర్రాడు.

'ఏ వూరు?'

'ఉత్తరాది. యనవదురు.'

'ఆపట్టున కవతగాళ్ల నుంచుకునే వోడే లేడా?'

'లేకేం? — కులం పట్టింపు లేకుంటే కువ్వలు—'

మాటలు సూటిగానే అన్పించినయి దుర్గానాయకుడికి. చుట్టు పక్కల్ని గురించి మాటా మాటా అడిగి.

'కావందుర్ని రేపెతుక్కుందుగాని— ఈ మాపుకి మా యింటికి పోదాయి రా' అన్నాడు.

*　　　*　　　*

కామందుని వెదుక్కోవలసిన అవసరమే లేకపోయింది—చెంద్రయ్యకి.

చెట్టుకొమ్మలో చిలకలా చెంద్రయ్య దుర్గానాయకుడింట్లో కలసి పోయినాడు. కవతం చేయసాగేడు. నిగా చూడసాగేడు. ఒళ్లూ దాచుకోలేదు. వాళ్ళూ కడుపు దాచుకోనీనూ లేదు.

మళ్లీ ఆషాఢమాసం వొచ్చి వరికి చుక్క — దుర్గానాయకుడు కూతురు యీడు కొచ్చింది. దానిమ్మ మొక్కలా పెరుగుతున్న ఆ పైడిముద్ద నలుగు రన్నల అల్లారు చెల్లెలు.

చుక్కపైన చెంద్రయ్యకి మనసు. కానీ తగిలినంత చెలకా, కలిసొస్తున్న ఐశ్వర్యం, కలిగినంత బలగం, అగ్గిలాంటి వంశం—ఆ దుర్గయ్య తనకిస్తాడా ఒక్క పిల్లను.

జ్వరాలు తగిలినయ్ చెంద్రయ్యకి. మనసు జోరాలు. పందిట్లో పడుకున్నా, చూరుమోపున పడుకున్నా కలత నిదుర లేస్తే కళ్లముందు చుక్కే వెలిగేది.

'ఆ దీపం నా యింటో యెలుగుద్దా— అంతదుష్టవా?' అనుకునే వాడు చెంద్రయ్య.

కారుజొన్న పొలాలపైన కావలా తిరిగే రోజుల్లో గడ్డికోసం వొచ్చేది చుక్క. చుక్క వొచ్చిందంటే చూడక్కర్నేలేదు చెంద్రయ్యకి. జొన్న కర్రలు నవ్వులయి.

గొలుసు పాటలు పాడుతాయి. అప్పుడు పొలంలో ఆ వాసవే వేరు.

ఆ పిల్లతో మాట్లాడాలని యెంతో ఆదుర్దా.

గంపనిండా గడ్డికోసుకుని 'గంపెత్తిపో చెంద్రయ్య మావా' అని వో రోజు చుక్క అంటే వాళ్ళోణికి మంచె రెండోమెట్టు మంచి జారి కింద పడ్డాడు చెంద్రయ్య.

గంపెత్తినాక మోమయినా మూప కుండా చూడకుండా చుక్క పతే 'నా కల్లల్లో వేము కనబట్టం లేదో దానికి! నాసోస యెచ్చగా తగల్లేదో దాని చెంపలకి' అనుకుని కలత బడేవాడు చెంద్రయ్య

ఓ రోజు చుక్క గంపెత్తమనే వేళకి నాలుగు బీరకాయలు, నాలుగు దోసకాయలు, పచ్చిమిరపకాయలు తన కండవాలో మూట గట్టి యిచ్చేడు.

'కొంచెం నాకేసి సూసినట్టే ఉంది' అనుకున్నాడు చెంద్రయ్య.

మర్నాటిదాకా ఆ కండువా వాడడగనూ లేదు. చుక్క యివ్వనూలేదు.

మాట కలపడానికి పనికొచ్చిందా కండువా.

'నాకండవా తెచ్చినావా సుక్కా.'

'ఉహు' అన్నది చుక్క.

అట్టాగే ఉండిపోయింది చుక్కదగ్గిర కండువా. కండువాతోటి కలసిన మాటలు కాలంతోపాటు పెరిగినయి. 'మంచి పప్పు దోసకాయలెతికీవా చెంద్రమ్మావా,' అనో కూనురాగం పాటలు పాడుతో 'నీకూ పాటలు వొచ్చా' అనో మాటలు సాగదీసేది చుక్క.

చెంద్రయ్యకి తెలిసింది చుక్క తనకి చిక్కినట్టేనని, కాని వాడికేదో చెప్పలేని భయం. మనసు జొరం ఓ పట్టాన తగ్గ లేదు.

* * *

చెంద్రయ్యకింకా చుక్కదగ్గరికి చేరి నప్పుడల్లా — యిప్పటికీ — గుర్తొస్తుంది ఆరోజు. గుర్తుకు రాగానే వాడికి నవ్వొస్తుంది. ఒళ్ళు గగుర్పొడుస్తుంది.

చుక్కా తానూ మంచెకింద కూచుని మాట్లాడుకుంటున్నప్పుడు చెలవయ్య — చుక్క చిన్నన్న వొచ్చేడు. వీళ్ళిద్దర్నీ ఒక చోట—చూడగానే భగ్గుమన్నాడు. కళ్ళు చింతనిప్పులైనాయి.

చెంద్రయ్యకి కాళ్ళు వొణికినయ్.

'నా దయిర్నం, నా కండబలము యేటయిపొయినాయెా ఆయాల — పిల్లినై పొయినాను—తప్పుచేసినోడి మణుసలాగవుద్దిగావాలు' అనుకుంటాడు చెంద్రయ్య గుర్తుచేసుకుంటూ.

'నాయాల—చేరదీసింత కూడేత్తింటే— తిన్నింటివాసాలే లెక్కెడతన్నావురా — నీయవులోడీరోజొచ్చినాడ్రా' — చేతికొద్ది ముల్లుగర్రయెత్తి బాదనే బాదేడు.

తననికాదు.

చుక్కని.

అడ్డవొచ్చిన చుక్క నుదుటిమీద గాయం పడ్డది.

'చెంద్రం మావ వొంటిమీద దెబ్బడితే నన్ను సంపినట్టే' అంటూ నెత్తురైనా చూసుకోకండా చెంద్రయ్యని వాటేసుక్కుంది చుక్క.

చెలవయ్య నిర్ఘాంతపొయినాడు.

'సరే—యింటికి రా ముందు'-విసావిసా నడిచేడు వాడు.

'నా దారి నేను సూసుకుంటా—యీ మొగం దుర్గయ్య మావకి సూపలేనే సుక్కా' అంటూ కన్నీళ్ళు పెట్టుకుని వెళ్ళబొయినాడు చెంద్రయ్య.

నెత్తురు తుడుచుకుంటూన్నదల్లా చెంద్రయ్య చేతి నొడిసి పట్టుకున్నది చుక్క—'ఇంటికి రామావా! ఇట్టాంటి రోజు కోసం కాదా యిన్నాళ్ళు సూసిందీ— మా బాబు నా మాట కాదనడు. రామావా'

ధైర్యం చెప్పి యింటికి తీసుకుపోయింది చుక్క. వాడంతా పొక్కిపోయి ఉంటుందను కున్నాడు చెంద్రయ్య. కానీ యేవీ లేనట్టే ఉంది.

లోని మండువాలో కూచోబెట్టి దుర్గాయకుడడిగేడు చుక్కని 'చుక్కా — చెంద్రయ్యని చేసుకుంటావా?' అని.

సిగ్గుతో దాచకుండా చేసుకుంటానని తలూపింది చుక్క.

అన్నల్లో చిన్నలిద్దరూ చెల్లెలిపైన పళ్ళుగొరికేరు. పెద్దాళ్ళిద్దరూ యిష్ట పడ్డారు.

'ఉడికేరా—రవ్వలాటోడు. నాలుగెకరాల కొండయిస్తే ఆడే ఆసామి అయిపోతాడు.'

అయ్యమాటని కాదనే ధైర్యం యెవరికీ లేదు.

చుక్క నుదుటి మీద గాయం మచ్చై నిల్చిపోయింది.

* * *

'చుక్కా—పుట్టుమచ్చేనా లేని నీ వొంటి మీద కాణీ అంత మచ్చ నా గురించి కాదే — నేనుత్త మదనష్ట పోణ్ని'—చుక్క తనదై పొయినాక ఓరోజు చెంద్రయ్యంటే.

'కాదు మావా! పుట్టుమచ్చ లేని బాగ్గెం తెచ్చిన మచ్చ—ముకం మీద మచ్చ అందం మావా— మణుసు మచ్చుండొద్దు గాని' అన్నది చుక్క.

అరమరక లేని మనస్సుతో చుక్క చెంద్రయ్యలో కలసిపోయింది ఎప్పుడైనా ఒక్కరోజైనా వాడు ముభావంగా ఉంటే చుక్క మనసు విలవిల్లాడేది. అన్నం తినేదికాదు. మళ్ళీ వాడు చిరునవ్వు నవ్వెందాకా వాడిన పూవులా ఉండేది.

'నువ్వట్టా యెడమొగంగా ఉంటే నా గుండెల్లో పొయ్యెగదోసినట్టుంటది మావా' భోరుమనేది చుక్క.

మనసు నిండా స్నేహం, ప్రేమా వెల్లువలై పోయేవి చెంద్రయ్యకి. పొదివి పట్టుకునీవాడు చుక్కని. తనివిదీరని ప్రేమ.

'సుక్కా — నాలోకి రాయే — యిడిగో నువ్వుంటె నేను లేనే సుక్కా'

'అది నిసాకాదు — నిసాలాటి మణుసూ కాదు. అదేటో మచ్చలేని మణుసు జొరం—తపన—చుక్కలేని నే నొంటోణ్ని. చుక్క గుండెలో తలెట్టుకు తొంగుంటే లెక్కేటి కట్టాలెన్నైనా!' అన్పించేది చెంద్రయ్యకి.

బ్రతుకు వెతుక్కుంటూ వొచ్చిన చెంద్రయ్యకి తన బ్రతుకర్ధమూ పరమార్ధమూ చుక్కలో కన్పించినయ్. తల్లి దండ్రుల ప్రేమకి నోచుకోని చెంద్రయ్యకి అన్నీ చుక్కే అయింది.

* * *

దుర్గయ్య మావ యిచ్చిన నాలుగెకరాల కొండ్రా, రెండు నిట్టాళ్ళ యిల్లూ అన్నింటి కన్నా — తనకన్నా — మిన్నయిన చుక్కతో రోజులు జీవనదిలో మెత్తగా అలలై సాగిపోసాగినయి

చుక్క, కన్నెదనం మొగ్గ తొడిగింది.

## 18 క్లూలకు తెలుగు అనువాదం

1. మన ఋషులు మరియు జ్ఞానుల సిద్ధాంతం ప్రకారం సుందరత / వాస్తవత అనుసరణం శ్రేయోసిద్ధికి మార్గదర్శకం.

2. ధార్మిక అనుశాసన వల్ల మానవుడు వాస్తవం గాను శాశ్వతంగాను ఇప్పుడున్న స్థితిని పొందవలెను / వీక్షించవలెను.

3 మానవ జన్మ/శ్రద్ధ నిజంగా అపురూప కానుక.

4. మానవునికి తన అత్యధిక సాధ్యతా శక్తిని అనుభవనీయం చేయు సహకరించేది సభ్యత / శిక్ష యొక్క తుది చర్యయే.

5 సాంస్కృతిక / భావ కల్పిత విభిన్నతలు సహింప బడుటయే గాక మన పూర్వక నమ్రతతో అంగీకరించబడవలెను. మరియు ప్రోత్సహించబడవలెను.

6 ఆర్థిక / వైజ్ఞానిక అనుసరణ మానవ శక్తులను మూలాధారములను వ్యర్థపరచేయడం వరి జ్ఞానంగాని శ్రేయోవృద్ధి గాని వర్ధిల్ల నేరదు.

7 లోకమును మిధ్య / నీరస పరచుట ఈశ్వర యోజన కాదు.

8. రాష్ట్రం యొక్క కళ దాని ఇతిహాసానికి / ఐశ్వర్య సమృద్ధికి ప్రత్యక్ష అనురూపం.

9 నైతిక భావం మరియు ఆదర్శవాదం మానవతకు / నైతికతకు బద్ధ విరుద్ధం

10. ధనికుడు మరియు శక్తిశాలి వినమ్రుడు / బాధ్యుడు అయివుండవలెను.

11. ఆనందదాయక / ఉద్దేశ్యపూర్ణ చర్యలేని ఆనందం మనకు అనాలోచనీయం

12. మన వ్యవహారంలో ఉదాసీనతా, శిష్టతా పెంపు మర్యాద మరియు న్యాయ / సేవ భావనకు భయానకలోపం గలవు.

13. చాలా ఎక్కువగా భౌతిక / సామాజిక సంపర్కం వల్ల మానవులు తమ అత్యుచ్చ వ్యక్తిత్వమును గోల్పోవుదురు.

14. నైతిక / వివేక జీవి ముఖ్యంగా శ్రేయః ప్రియుడై యుండును.

15. ఆత్మసంయం పట్ల అశ్రద్ధ వహించేయుడల రాష్ట్ర / ధర్మ జీవితం వర్ధిల్ల నేరదు.

16. వ్యక్తిగత / సామాజిక భావన, నేను మరియు నీవు అనే భేదం ఉన్నంతవరకు నిలిచి యుండును.

17. త్యాగం / ఇంగితజ్ఞానం లేనిదే మానవ జాతి జీవించి వర్ధిల్ల నేరదు.

18. భారతీయులు కష్టించి శ్రమ పడగలరు కాని వారికి సంకల్పం / ఉత్సాహం లోపించి యున్నవి.

## 18 CLUES

1. The pursuit of **Beauty / Reality**, according to our sages and men of enlightment, leads to Goodness.
2. By means of religious discipline a man has to **Become / Behold** what he really and eternally is.
3. Human **Birth / Faith** is a rare gift indeed.
4. It is the ultimate role of **Civilization / Education** to aid man to realize his highest potentialities.
5. **The Cultural / Ideological** difference have not only to be tolerated but accepted in humility of spirit and fostered
6. If the **Economic Scientific** pursuit drains most of human energies and resources, neither knowledge nor goodness can thrive
7. It is perhaps not in God's plan to make the world **Fallacious / Monotonuous.**
8. A nation's art is a visible representation of its **History / Prosperity.**
9. Moral ease and corrosion of idealism are the deadly enemies of **Humanity / Morality.**
10. The rich and the powerful should be **Humble / Responsible.**
11. Joy without **Joyful / Purposeful** activity is unthinkable to us.
12. In our behaviour, there is an increased insensibility and a frightening decrease of civility, decency and sense of **Justice / Service**
13. With too much of **Material / Social** contact men lose their higher self.
14. Man as a **Moral Rational** being is essentially a votary of Good.
15. **No Nation / Religion can survive** if it neglects the discipline of the spirit.
16. **Personal / Social** consciousness remains so long as the I and the Thou last
17. Humanity cannot survive without **Sacrifice / Sanity.**
18. Indians can work hard but they often lack the **Will / Zeal**

గమనిక : పై క్లూలు భారతీయ గ్రంథకర్తల, పుస్తకములనుండి తీసుకొనబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంథకర్తలు, వారి పుస్తకముల పేర్లు అఫిషియల్ సొల్యూషన్‌తో పాటు లిటర్సీజ్ సీక్లీలో ప్రచురించబడును. రు. 5,46,000 లకు పైగా పంచి పెట్ట బడినది.

# పైరుగాలి

పువ్వు బూసింది. పిందె వేసింది.

ఆరోనెలకి చుక్క తల్లిగారింటికి పోయింది.

పొద్దూ మాపూ తనే వంట వండుకునేవాడు చెంద్రయ్య. పనిరోజులు సాయంకాలం ఉడుకునీళ్ళు పోసుకుని అన్నం తినగానే నిద్దరముంచుకు వచ్చేది.

అప్పుడప్పుడు పక్కింటి రంగమ్మ కూర తెచ్చిపెడుతూండేది. కోడిని కోసిన రోజు వరేసరి. పకోడీలు పెట్టేది

బండమీదుగా పరిగెత్తే సెలయేరు మైదానంలోకి వొచ్చినట్లు కొంత నెమ్మది బ్రతుకులో 'యేటో తెలువని నిదానం' తోచింది చెంద్రయ్యకి. అన్నంతిని, బైట మంచం వేసుకుని వెల్లికింతలా పడుకుని ఆకాశంలోకి చూస్తూండిపోయేవాడు నిద్ర పట్టనిరోజున.

వాడికి తన బ్రతుకే చిత్రమన్పించేది. ఎక్కడ పుట్టేడు—ఎవరు తాను?

'మా అయ్యా – అమ్మల మకారం యెరగనుగదా! ఇక్కడకొచ్చి నిలబడిపోయినాను. బతుకేటేటి సేయిస్తాది—యేటేటి నేర్పుతాది!' అనుకునేవాడు.

చుక్కతో తన పరిచయం గుర్తు చేసుకుంటే చెంద్రయ్య అనుకుంటాడు. 'ఏటో—యిచ్చింతరం—కొమ్మమీది రాసిలక చెయ్యిగానే దొరికిపోయినాది. పెంచకుండానే మచ్చికైనాది. గూడులేనివాణ్ని—వాగూడ వొదిలి పోదే'

వాడికాశ్చర్యం అన్పించేది. సంతలో కొనుక్కున్న అద్దం తీసుకుని కిటికీడగ్గర నించుని మీసాలు మెలేస్తూ చూసుకునీవాడు. నవ్వి తనబొమ్మ చూసుకునీవాడు, తన మగసిరి వలచివచ్చింది చుక్క అన్పించేది వాడికి. సంతోషం గర్వం కలిగేది.

సందున నీళ్ళు బోసుకుంటూంటే రంగమ్మ చాటుగా చూస్తున్నట్లు అనుమానం వేసేది వాడికి. చెంద్రయ్య మరీ గర్వంగా చేతులు మెలితిప్పుతో కండలు కనబరుస్తూ విసావిసా రుద్దుకునేవాడు.

రైలుస్టేషనుకి షావుకారుకి పెసలబాడుగబండి కట్టినరోజు. చలువచేసిన

హెూ - తొడిగి, కొబ్బరినూనె రాసి ఉంగరాలజుట్టు దువ్వి, మీసాలకి నల్లగా రాసి చంద్రకోల చేతబట్టుకుని బైటికి రాగానే కన్పించి,

రంగమ్మనవ్వుతూ అన్నది 'చెంద్రయ్య బావో—తోటరావుడికి మల్లే ఉన్నావు. బస్తీలో దిట్టి తగుల్తేకట్టం. అగరు బొట్టెట్టుకో'

'పోవే పోకిరిదానా' పెనగాడి దగ్గిర తోసి పోతూ అన్నాడు చెంద్రయ్య 'మా కొంప కాత్త కనిపెట్టుండవే'

'ఏటిత్తావు బావా — నిగా సూసి నందుకు—ఎట్టెపనిగా నిగా యెవురు సూత్తారు'

'రంగమ్మకిదొచ్చింది మాటలు కొంటె గాడిని పడ్డాయి' అనుకున్నాడు చెంద్రయ్య, 'వత్తన్నా' అని మారుకేక వేస్తూ బజార్నపడుతూ.

'నిజంగానే దిట్టి తగిలిందేటి కొంప దీసి!' అనుకున్నాడు మర్నాడు పొద్దు పొద్దున్న నెమలికివస్తూ చెంద్రయ్య.

ఒళ్ళంతా నొప్పులు నొప్పులుగా అన్పించింది చెంద్రయ్యకి. ఎడ్లకి కుడితిబెట్టి మంచంలో ఒరిగేడు. అంతే

కళ్ళు తెరిచేసరికి వొళ్ళంతా నొప్పులు.

మంచందగ్గర యేదో మాట్లాడుతూ రంగమ్మ.

దిష్టితీస్తూ సీతమ్మ—రంగమ్మ తల్లి.

విస్తుబోయి లేచి కూర్చున్నాడు చెంద్రయ్య 'ఏటత్తా! యేటి సంగతి?' అంటూ.

'ఏముంటి పొద్దున్నుంచి మదియాన్నం దాక అట్టాపడుకునే ఉండి పోయినావు. మూపుదు తగిలిందో యేటో'

'మూపుళ్లేదు—యేవీలేదు. రేయంత నిదర్లేదు. సినేవాకిపోయినా — ఆసొక్కే'

'బొమ్మేనా బెట్టుకోకుండా బోయినావు. సుక్కక్క ఉంటే అట్టాబోనిచ్చేదేనా!' రంగమ్మ అన్నది.

సాయంత్రం చెలవయ్యొచ్చి తమ యింటికి తీసుకు పోయినాడు.

రెండ్రోజులక్కడే ఉన్నాడు చెంద్రయ్య.

అన్నందిన్నాక చుక్కవచ్చి కాసేపు మాట్లాడింది.

అక్కణ్నుంచి యింటికి వొచ్చేటప్పుడన్పించింది చెంద్రయ్యకి. చుక్క యెంత

# పైరు గాలి

మారిపోయింది. ఒళ్ళంతా నూనెగా — ఓచాయ తగ్గినట్టుంది కూడా.'

చెంద్రయ్య కేదో తెలీని కష్టంవేసింది మనస్సులో.

మళ్లీ పొలంపనుల్లోపడ్డాడు. పగలల్లా కష్టపడి పనిచేసేవాడు. రాత్రి అన్నం సరిగా తినబుద్ధయేదికాదు. కంచం గెలికి ఆకాశంలోకి చూస్తూ పడుకునేవాడు.

రంగమ్మ పాటలు వినబడ్తాండేవి.

సీతమ్మ అప్పుడప్పుడు పలుకరించేది.

అట్లా రోజులుగడచి పోతూంటే ఒక పగలు.

ఇంటిదగ్గిర్నే ఉన్నాడు వాడు.

గదిలో పొలదుత్తలో తోడేస్తుంటే తోసుకుని జల్లు కొట్టినట్లు లోనికి వచ్చి పడ్డది రంగమ్మ.

'చెంద్రయ్యబావా—ఓ బావా'

ఉలికిపడ్డాడు చెంద్రయ్య

రంగమ్మ

చూస్తుండి పొయినాడితాగే ఎంతి మారిపోయింది చింపితల రంగమ్మ,

'ఏటలా సూత్తావయ్యా — మగపిల్లోడుట్టేడు.'

'నిజవేనా — రంగమ్మా — వొట్టు — వొట్టు?' చేయిజాపి అన్న చెంద్రయ్య చేతిలో చేయివేసి.

'నిజం వొట్టు—' అన్నది రంగమ్మ.

'నిజం. రంగమ్మా'—చేయి వొదల్లేదు చెంద్రయ్య.

'అబ్బ — నిజవే — యేటిది చెంద్రం బావా — యిడుయిడు' చెంగున గడప దాటింది రంగమ్మ.

హొణుకుతూనే కండువా వేసుకుని గొళ్ళెం తగిలించి గోళ్ళు కొరుక్కుంటూ మామ యింటివేపు నడిచేడు చెంద్రయ్య.

* * *

గుమ్మడిపండు లాగున్నాడు కొడుకు.

వినోదాలు వేడుకలు జరిగినయ్.

'ఎలాగున్నాడు మావా?' నవ్వుతూ అడిగింది చుక్క. ఆ నవ్వులో యేదో తృప్తి, అలసటా గోచరించినయి చెంద్రయ్యకి.

సన్నగా నవ్వేడు చెంద్రయ్య.

'అంతా—అచ్చు నీ పోలికే నంటన్నారు'

రోజా పలచబారిన చుక్క నవ్వు — పండులాంటి పిల్లాణ్ణి చూసి వొచ్చేవాడు.

'ఏం బావో. పిల్లాణ్ణెప్పుడు తీసుకొత్తావింటికి'—రంగమ్మ.

'నువ్వు కావరానికెళ్ళేలోపున తీసుకు వత్తాలే'

'ఓలబ్బో— నేనే నూళ్ళేదనుకుంటివా యేటి' నవ్వుతూ రంగమ్మ అంటే

కళ్ళల్లో నూటిగా చూసేడు చెంద్రయ్య.

* * *

మూడునెలలు గడిచి పోయినయి.

జొన్నచేలు ఊచ బియ్యం పట్టేనయి. మంచె మీద కూనుంటే చెంద్రయ్యకి పాతపాత జ్ఞాపకాలు వచ్చేవి.

చుక్కని తీసుకుపొమ్మని దుర్గా వాయు కుడేగా కబురు చెయ్యలేదు. తీసుకు పోలానని అల్లుడింగా అనలేదు.

జొన్నచేలో మంచె మీద కూచునే వాడు చెంద్రయ్య. ప్రక్కన చేలో మంచె పైన రంగమ్మ— పాటలు పాడుతూ వొడిసెల విసుర్తూ—అటే చూస్తూ కూర్చునే వాడు చెంద్రయ్య, జొన్న కర్రలపడి విసుగుపుట్టేదాంటే.

నాలిక పొట్టుకు పొయిందాక పచ్చి దోసకాయలు తినేవాడు. వాటిధ్యాసే పోయింది.

'ఏటి చెంద్రయ్య బావా యిలా వచ్చినావు?' తమ చేలోకివచ్చిన చెంద్రయ్యను చూసి మంచె దిగింది రంగమ్మ.

'ఏటో—యిసుగ్గా ఉన్నాది.' మంచె కింద కూచున్నాడు చెంద్రయ్య.

'కూకో—దోసపళ్ళు తెత్తా'

'ఏద్దే—రంగమ్మ'

ఆ పిల్ల విన్పించుకోలేదు.

రెండేళ్ళక్రితం నల్లగా చింతపండులా ఉండేది రంగమ్మ. ఎంతమారింది !

దోసముక్క నములుతూ నవ్వుతూ 'కాపరాని కెప్పుడెళ్తన్నా' అన్నాడు చెంద్రయ్య.

'ఏటయ్యో!' చిరునవ్వుతో ఆశ్చర్యంగా చూసింది రంగమ్మ.

'నిజవే—ఎప్పుడూ?'

రంగమ్మ మాట్లాడ్లేదు. మెల్లిగా లేచబోతూంది.

—'ఏటి చెప్పనేటే — మందినైతే యెక

నక్కేం పడత' అంటూ జడబట్టుకుని లాగేడు చెంద్రయ్య వొళ్ళోవొచ్చి పడ్డది.

నరాలనిండా నెత్తురు వెచ్చగా ప్రవహిస్తోంది. ప్రపంచంలో యెక్కడ - యెవరు యేధ్యాసా లేదు.

నవ్వుతూ తప్పించుకుని మంచెక్కింది రంగమ్మ. అపిల్లా వొణికిపోతోంది

'ఏటి-మంచెక్కాన యేటి - దోసపండు కోసేనా?' దగ్గరువాయిన గొంతు.

మంచెమీద పాటలు పెద్దగా పాడుతోంది రంగమ్మ.

'ఏహె—దిగు మంచె—ఇదిగో'

* * *

సాయంత్రం భయపడుతూ యింటికి పోయినాడు చెంద్రయ్య. కానీ యేవీ హడావుడి జరగలేదు. రోజు గడచింది.

ఇహ రోజువారీ— ఆకలివెయ్యడం లేదు. ఏవేవో ఆలోచనలు. నిద్దరలేదు. మళ్ళీ 'జొరం' 'మణుసు జొరం'--ఆకుపచ్చచీర ఎర్రనిరైక--రంగమ్మ-దాని చిరునవ్వులు.

'ఇదీ మణుసు జొరవే — మచ్చలేని మణుసు జొరమేనా? సుక్క గుండెల్లో దాక్కున్నప్పటి జొరమేనా-ప్చ్ — ఇదేసో మాయదారి మణుసు జొరం. పేణం తియ్యని, బతకనియ్యని మాయదారి జొరం' తనలో తానే తర్కించుకుంటుంటే అన్పించింది చెంద్రయ్యకి.

తరువాత రెండ్రోజులు రంగమ్మ పొలానికి రాలేదు. కట్టుదడి మీదుగా కన్పించినా కళ్ళు వాల్చుకు నవుతూన్నట్లు కన్పించేది వాడికి.

అన్నం అంటే విసుగేస్తోంది. పక్కంటే భయమేస్తోంది.

'అంత మీదపడి కావిలించుకునే నిద్దరేటయిపోయినాదో!'

రెండ్రోజుల్లో రంగమ్మ కాపరానికి పోతుంది — క్రొత్త కాపురానికి. గోళ్ళు కొరుక్కుంటాడు చెంద్రయ్య.

మధ్యాహ్నం యింట్లో పడుకున్నాడు.

'పొలం యెల్తున్నానమ్మోయ్ —రంగమ్మ గొంతు.

'దోసకాయలూ, పచ్చిమిరపకాయలూ యెత్తుకరాయే'— సీతమ్మ అంటూన్నది.

మంచంలో చెంద్రయ్య వెర్రిచూపు పడ్డది. వాడి ఆలోచనల్లో గతం స్మరణ లేదు. భవిష్యదూహ లేదు. ఒకటే ఒక్క నరాల్లో జొరం! కొత్తనీటి దాహం.

పంటి కింద చిటికెన వ్రేలి గోరు చిగురు తెగింది నిట్టూర్చి లేచేడు. రెండు పొర్లు తలుపు గొళ్ళెం తగిలించి తీసి మళ్ళీ తగిలించేడు. పొలం వైపు సాగేడు జొరంతో.

తలలు ముదిరిన కారు జొన్నచేల మధ్య సన్నని కాలిబాటలో—కన్పిస్తూ — సగం దాగుతూ, వడిసెలరాయి దూరంలో వయస్సు నడుస్తోంది. వెనుక వేగం తగ్గుతూ హెచ్చుతూ తడబడుతూ 'జొరం' వెంబడిస్తోంది.

కాలం సాగుతోంది. గాలి వీస్తోంది.

పొలంలోకి—కర్రల్ని తప్పదీసుకుంటూ మంచె క్రిందికి — నిలువెత్తు కారుజొన్నచేల మధ్య నీడలో కూర్చున్నది వయస్సు. మధ్య మధ్య నున్న తేతకర్రల నుంచూ రంగూ ముఖాన్నుంచి దులుపుకుంటూ వస్తూన్నది 'జొరం.'

జొన్నకర్రలు బిర్ర బిగుసుకున్నయి. గాలి ఆగింది.

'రంగమ్మా—' జొరంగొంతు.

ఇటు తిరగని ఆకుపచ్చని చీర, యెర్రటి—

'రంగమ్మా—రంగీ—ర్—ర్—రంగీ'

పొదివి పట్టుకున్న జొరాన్ని విదిలించని వయసు—కాదు—మనసు.

మచ్చలేని మనసు.

'రంగి' ఇటు తిప్పుకున్నాడు చెంద్రయ్య.

'మావా!'

నిర్ఘాంతపోయినాడు వాడు. దిగాలుపోయినాడు. బిక్కపోయినాడు.

'మా—వా' — భోరుమన్నది చుక్క. కళ్ళకి కాటుక, తల్లో పైడితంగేడు పూలు, పలుచ యెర్రదనం పెదాలు— నిండుపెన్నెల ముఖం, స్వచ్ఛమైన కన్నీరు! 'మావా! నేనేట్టి పాపం జేసినాను?—నన్ను సంపెయ్ మావా—సంపెయ్ ఇంక బతకలేను మావా — ముల్లుగర్ర దీసుకో — ఒక్క ఓదెబ్బ. సీదారి కడ్డం తీసేసుకో మావా'

'ఏటి — నేను యింకా సచ్చిపోలేదా— బతికున్నానా'—చెంద్రయ్య.

గంగమ్మ ధారలా చుక్క కన్నీళ్ళు.

'సుక్కా' చల్లగాలి తగిలి కొండంత మేఘం కురిసింది. 'నేను బతికినానే— యాడవమాక — నేను మల్లా బతికినానే సుక్కా'

'నాను తెల్లారగట్టల్లె పోతన్నాను సుక్కమ్మకో'

కౌగిలి వొదలని చుక్క, జొరం విడుస్తూన్న చెంద్రయ్యా అటు తిరిగేరు. గుండెలకిపొదివి చుక్కని పట్టుకుని బరువుగా శ్వాస విడిచేడు చెంద్రయ్య.

దాటి వెడుతూ వెడుతూన్నది రంగమ్మ— కాదు—వయసు.

